# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




## సంక్రాంతి శోభ

[redacted]

[redacted]
U.S. Postage
[redacted]

JANUARY 1992

**Address Correction Requested**

# SWARNA JEWELERS

*Dealers in*

## 22 Kt/24 Kt Jewelry & Gold

* Bangles
* Chains
* Rings
* Necklaces
* Coins
* Bars
* Kadas
* Chains
* Laxmi & Ganesh Coins
* Corals & Jades
* Silverware

* ALSO DIAMONDS & DIAMOND JEWELRY BY ORDER

invite you to their new show room at

284 Queen Anne Road
Teaneck, NJ 07666

11 AM to 7 PM EVERYDAY EXCEPT TUESDAY

**Phone: (201) 836-8802**
**Fax: (201) 836-4640**

Latest Designs
Excellent Workmanship
Reasonable Prices
Guaranteed Quality

Directions: **From Route 80 East & NJ Turnpike North:** Take exit 70 and follow 70B for Teaneck - Turn left at third light onto Queen Anne Road. **From Route 4:** Take exit for Queen Anne Road. **From NY City:** GW Bridge to Route 80 local and exit 70. Left on 1st light and left on third light onto Queen Anne Road.

*We also specialize in Mail Order & Exhibition Sales*
Krishna Rao & Jayabharahi Korapati

## చెట్టొకటి కదిలింది

పి.వి.జి.

అడవిలో నడిచింది
అడుగులో అడుగేసి
చెట్టొకటి కదిలింది.
పుట్టలో పాములకు
గట్టుపై ప్రాణులకు
గండములు గుర్తొచ్చి
గుండెలదిరేటట్లు
చెట్టొకటి నడిచింది
నట్టడివి నడుమలో.

పడవపై నడిచింది
తెరచాప కాడొదలి
నీటిపయి కెరటాలు
నిశ్చేష్టులై నిలచె
నీటిలోని చేపలు
సూటిగా పైకెగిరె.

నీలాల గగనాన
చిల్లుపడి పగిలింది
అంతులేని అగాధంలో
వింతలెన్నొదాగె
విశ్వమంత ఘెుల్లుమని
కలవరించి పలవరించె.

మనవాళ్ల హస్తాల
కులమెరుగు గీతలు
చెరిగిపోయె చెదిరిపోయె.
మనవాళ్ల మనసుల్లో
మమతలు అభిమానాలు
చెదరిపోయి తిరిగాయి.
మరొక గీటురాయికై
ఆతురతతో అన్వేషణ
ప్రారంభించేశాయి.

మరొక ప్రపంచానికి
దారిచూపె విపంచి.


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

**JEWELS INDIA INC.**
**at Sam & Raj**
The Trendsetters in diamond & Gold jewelry

**24 KT. Bangles**
CHAINS & KARA BARS & COINS
**22 KT. Jewelry**
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

**In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.**
**We trust and respect your word why go somewhere else?**
**DO NOT SETTLE FOR LESS—BUT THE BEST**

**37-08 74th Street, Jackson Heights, NY 11372**




*While You Are in India Visit:*
**JEWELS DE PARAGON**
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA


అట్టమీదిబొమ్మ:

తురగాచలం, బొంబాయి
ఆంధ్రప్రదేశ్ —
పబ్లిసిటీ శాఖ

పాఠకులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

తె. క. స.

BEST WISHES FOR NEW YEAR AND SANKRANTI—T.F.A.S.

# తెలుగు జ్యోతి

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

*****************************
సంపుటి:9 జనవరి 1992 సంచిక: 1
*****************************

తెలుగు కళాసమితి



**Board of Trustees 1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 469-2476

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
(201) 427-4047

**Committees**

*Annual Events*
Mr. Sanyasi R. Kalidindi
(908) 463-1066

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Mr. K. Sinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mr. Krishnam R. Vegesna
(201) 316-2546

*Youth Activities*
Mrs. Kalpana Chamarthi
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines. -TFAS & TJ Committees.


## మా మాట

మన సంపాదకులు శ్రీ రఘునాథ్ విదేశ ప్రయాణం వలన తెలుగు జ్యోతి సంచిక ప్రచురించే బాధ్యత నాకు, తంగిరాల లక్ష్మీనారాయణకు అప్పగించారు. క్రొత్త కంప్యూటర్ తెలుగు స్క్రిప్ట్ అలవాటు అయ్యేవరకు ఇద్దరం కష్ట పడ్డాం. కంప్యూటర్ తెలుగు చూడటానికి బాగుంది. కాని అలవాటయ్యే వరకు పని ఎక్కువ గానే ఉంటుంది. కంప్యూటర్ పై తెలుగు టైప్ చేయటానికి వాలంటీర్లు కావాలని గత సంచికలో రఘునాథ్ వ్రాశారు. వీలయితే ఈ సహాయం చేయండి.

ఈ పత్రిక తయారుచేస్తున్నప్పుడు మాకు కాఫీలు, భోజనాలు అందించిన ప్రభ రఘునాథ్‌కు, తెలుగు స్క్రిప్ట్ టైప్ చేసిన కుమారి రమ హరి కి తె.క.స. తరపున నా కృతజ్ఞతలు.

తె.క.స. ఎన్నికలు అయినాయి. 1992–93 ట్రస్టీల పేర్లు ఈ ప్రక్కనే వ్రాశాం చూడండి.

ఏప్రిల్ 1992 తెలుగు జ్యోతి నూరవ సంచిక. ఈ సంచిక ప్రత్యేక సంచిక గా ప్రచురింపబడుతుంది. మీ రచనలు పంపండి.

పాఠకులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు. —మూర్తి భావరాజు.

## విషయ సూచిక


1. చెట్టొకటి కదిలింది...గేయం...పి.వి.జి. ............ 3
2. మామాట ............ 4
3. 20 questions..K.V. Rao ............ 5
4. ఓ కప్పు కాఫీ...కథ...శ్రీహర్ష ............ 6
5. అన్న పూరణ కావిడి...కథ...సత్యంశంకరమంచి..... 7
6. రాజకీయమంటే...గేయం...హిమజా రమణ........ 7
7. స్మృతి...కథ...వై.సి.పి. వెంకటరెడ్డి... ............ 8
8. ప్రియ నేస్తమా...గేయం...ఎమ్.శారదాదేవి... ......... 8
9. సవరణతోవివరణ...పిప్పళ్ళ సూర్యప్రకాశరావు...... 9
10. సాక్షాత్కారం...పాట...ఈశ్వర వేణుగోపాల్ ...... 9
11. లవ్ స్టోరీ...కథ...ఆమని ............ 10
12. నూతనవర్షశుభాకాంక్షలు...బంగారుసరోజినిదేవి.... 13
13. వంశాంకురం...కథ...సత్యం శంకరమంచి ........ 14
14. పిడికెట్లోఆకాశం...కథ...జ్ఞానేశ్వరరావు వేమగిరి... 17
15. From the New Trustees...TFAS ............ 18
16. New Year...Jayasudha ............ 20
17. Matrimonials ............ 21
18. Answers to this month's questions ......... 22
19. సంక్రాంతి.....ఆర్. అంబారావ్ ............ 25
20. ఆంధ్రప్రశస్తి.....కృష్ణమూర్తి పొన్నపల్లి............ 26
21. పురాణకథలు...ప్రయాగరామకృష్ణ ............ 28



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


================================


ADVERTISEMENT DONATIONS:
Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


**********************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

Youth Forum

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao.

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue.
This month's subject is about SPIES AND SPY ORGANISATIONS. One of the greatest arts in the world is the art of spying. Extracting information from somebody without the giver being aware that he or she is giving away such information or secrets, is certainly an art. Sometimes you can buy them or extract the same under pain to the party. Russia, USA and Israel are well known for thier spies, while Japan is known for technical spying.
And here are the 20 questions :

1. How did CIA of USA begin and when ?
2. What is the name of the French spy organisation ?
3. What do KGB stand for ?
4. What is SMERSH ? Does it really exist ?
5. What is the name of the Israeli spy organisation ?
6. What do M.I.5 and M I 6 stand for ?
7. Who was the first known 'recognised' spy ?
8. Who is the most well known cheated spy ?
9. Who was the most notorious spy of all times, in real life ?
10. Who wrote 007 series ? Are there real persons like James Bond ?
11. What is a "double agent"?
12. Apart from human approach, what are the other methods of spying ?
13. What are the penalties for spying?
14. What is a 'mole' in spy language ?
15. Is there any special training required for becoming spies?
16. How could Argentina cheat Britain during the war of Falklands?
17. What is the name of the Indian spy organisation ?
18. How are spy bugs located?
19. What are the decoders ?
20. How are spies protected by government?

For answers see page no .22

**SKYLINE**
**INTERNATIONAL TRAVEL CORPORATION**
307 East 44th Street, Suite 514
New York, NY 10017

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL
PROMPT & EXCELLENT SERVICE
COMPETITIVE AIR TRAVEL FARES

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# ఓ కప్పు కాఫీ

కొంత కాలం కిందట పోతనగారి మీదకి చాలా మంది దృష్టిపోయింది. సందర్భం ఏమిటో జ్ఞాపకంలేదు. కాని అధికార వర్గాలలో రేగిన సంచలనం రాజధానినించి జిల్లాలదాకా వెళ్ళింది. ఆయనని గౌరవించాలనీ ఆయన స్మృతిచిహ్నంగా ఒక కళాఖండాన్ని నిర్మించాలనే నిర్ణయాలు జరిగాయి. జిల్లాలకి ఉత్తరువులు వెళ్ళేయి.

ఏ మంచి పనికయినా అడ్డుపడేవాళ్ళు వుంటూనే వుంటారు కదా.

"ఆయన రాసిన భాగవతం అచ్చువేసి అందరికీ అందుబాటులో వుండేలాగ చేస్తే అదే ఆయనకి గొప్ప గౌరవం" అని ఈ కిట్టనివాళ్ళు మొదలుపెట్టేరు. వారిలో తీవ్రవాదులు పోతనగారి భాగవతం పాఠశాలలలోనూ, కళాశాలలలోనూ, విశ్వవిద్యాలయాలలోనూ చదివించే ఏర్పాట్లు చెయ్యాలన్నారు.

అయితే అందరూ అలాటి వితండ వాదనలు చెయ్యలేరు. ఆయనకి ఒక డాక్టరేట్ ఇవ్వాలని కొందరు సూచించారు. అధికార వర్గాలు ఈ సూచనని గమనిస్తామని వాగ్దానంచేసి ఆ విషయం మీద ఫయిలొకటి తెరిచారట. కాని ఈ గౌరవ బిరుదులు ఇచ్చేటప్పుడు గ్రహీతగారి అనుమతి లాటివి తీసుకోవాలి అనీ ఆ పోతనగారి వివరాలూ, చిరునామా దొరకలేదని ఒక గుమాస్తాగారు నోట్ రాయడంతో ఆ ఫైలు సెక్రటరీగారి రూమునించి మళ్ళీ బయటికి రాలేదట. ఆ ఫైలుతోపాటు మరో రెండు కూడా జతచేసి పంపినట్టు పుకారు ఉంది. పోతనగారు తెలంగాణా మనిషికనక ప్రాదేశిక నిష్పాక్షికతని రక్షించేందుకు సర్కారు రాయలసీమ ప్రాంతాలలో కూడా భాషాసేవ చేసినమహనీయులకి ఆయనతోపాటుగా గౌరవడాక్టరేట్ ఇవ్వాలని ఒకఫయిలూ, తెలుగు రచయితని గౌరవిస్తున్నట్టే హిందీ, ఉర్దూ రచయితలని కూడా ఆయనతోపాటు మర్యాద చెయ్యాలని మరొకటీని. ఆ ఫయిళ్ళేవీ తిరిగి రానందున ఈ ఊహాగానాలలో ఎంత నిజం ఉందో ఎవరికీ సరిగ్గా తెలీదు.

## పోలండులో పోతనగారు

కాని ఆయన విగ్రహాన్ని కాంస్యంతో గాని పాలరాతితోగాని చేసి ఒకకళాపూర్ణమైన మందిరంలో ప్రతిష్ఠాపన చేయించాలన్న మరో సూచన చాలాత్వరగా ఆమోదం పొందిందని విన్నాను. పోతనపుట్టిన తెలుగుగడ్డమీద పుట్టినందుకు సంతోషించాను. అందరివిమర్శలకూ గురిఅవడానికిఅలవాటుపడిన బ్యూరోక్రాట్స్ ఆ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకోవడమే నాలాటివారి సంతోషానికి కారణం. కళాఖండం ఖండ ఖండాంతరాలలో ప్రసిద్ధి చెందాలన్న కోరికతో ఉన్నతాధికారులు యూరోప్‌లో వివిధ దేశాలలోనేకాక ఇంగ్లండులోనూ, అమెరికాలోనూ ఉన్న శిల్ప సంపదని గమనించి వాటిని తలదన్నే శిల్పాన్ని తయారుచేయాలన్న తహతహతో ఆయా దేశాలు పర్యటించి రిపోర్టు తయారుచేయాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయాన్ని అతి త్వరలో కార్యరూపంలో పెట్టారుట. ఆ తరవాత ఏమైందో తెలియలేదు. శ్రేయాంసి బహువిఘ్నాని అన్నారుకదా!

పూర్వం సర్కారు ఉద్యోగం వొస్తే పైన ఎంత దొరుకుతుందీ అని అడిగేవారు. ఈ రోజుల్లో అతిగా అడగడం నాగరికత కాదని అందరికీ తెల్సిపోయింది. "ఏమైనా ఫారిన్ ట్రిప్ దొరుకుతుందా?" అని అడుగుతారు. ఒక వారం నించి పదివారాలదాకా కోర్సులకీ, కాన్ఫరెన్సులకీ అని అధికారులూ, అనధికారులూ ఎన్నో దేశాలకి వెళ్ళడం చాలా సామాన్యమైన విషయం. అదిమామూలు స్వర్గంకింద లెఖ్ఖ. బ్రహ్మలోకం ఏమిటంటే కనీసం మూడు సంవత్సరాలపాటు ఫారిన్ పోస్టింగ్ దొరకడం. దీనికోసం యజ్ఞయాగాదులూ తపస్సూ చెయ్యాలి. కాని ఫలితం చాలా ఉన్నతమైనది. అసలు ఫారిన్‌లోనే ఉద్యోగం చేస్తూ రిటైరయిపోయిన మనిషి అహం బ్రహ్మాస్మి అని అనతగ్గవాడు.

ఫారిన్ ట్రిప్పులో అంతరుచి ఉంది మరి.




ఈ మధ్య మన బోయింగ్ ఢిల్లీ నించి శ్రీనగర్‌కి అని బయలుదేరి దారితప్పి దుబాయ్‌దాకా వెళ్ళింది. రెండు రోజుల తరవాత అందరూ క్షేమంగా తిరిగివస్తే దేశం అంతా తేలికపడ్డారు

అలా ప్రాణంతో తిరిగివచ్చిన వారందరూ ఫారిన్ రిటర్న్‌డ్ అవడం వారికి చాలా సంతృప్తి కలిగించిందట. అంతేకాదు. వారిలో కొంతమంది దుబాయ్‌లో వి సి ఆర్ లూ ఇతర వస్తువులూ కొనుక్కొని వొచ్చేరుట ఢిల్లీ కస్టమ్స్ వారు వాళ్ళని కస్టమ్స్ డ్యూటీ కట్టమన్నారుట. కాని వారెవరూ ఇన్ని కష్టాల తరవాత ఈ కస్టమ్స్ కూడానా అని అడగలేదుట. అవకాశ వినియోగం అంటే అలాగ వుండాలి

కాని ఫారిన్ ట్రిప్పులన్నీ ఆనంద కారణాలు కావు అని ఈ మధ్య - అంటే ఆగస్టు చివరి వారంలో జరిగిన ఉదంతం రుజువు చేసింది.

వారణాసికి చెందిన వణిక్ప్రముఖుడొకాయన సతీసమేతంగా బొంబాయి వెళ్ళేడుట. దురదృష్టవశాత్తూ ఆమె అక్కడ తనువు చాలించింది. ఆమె దేహాన్ని వారణాసి తీసుకొచ్చి దహన సంస్కారాలు చెయ్యాలని ఆయన ఇండియన్ ఎయిర్‌లైన్సులో ఆ శరీరాన్ని భద్రపరచిన శవపేటికని బుక్ చేసి తానూ అదే విమానంలో వారణాసి వచ్చాడట.

వారణాసిలో దిగేక అతనికి తెలిసింది— ఆ శవపేటిక విమానంలో లేదని. సంగతేమిటని కనుక్కొంటే ఒక సాంకేతికపొరపాటువల్ల ఆ పేటిక షార్జా వెళ్ళే విమానంలో రవాణా అయిపోయినటు తెలిసిందట. అక్కడికి మెసేజి వెళ్ళేసరికి ఆ శరీరం లండన్‌దాకా వెళ్ళినట్టు నిదర్శనాలు కనిపించాయిట. మరో నాలుగైదు రోజుల తరువాతగాని ఆ శరీరం వారణాసి చేరలేకపోయిందట. అదికూడా ఆరోగ్యశాఖవారూ, కస్టమ్స్‌వారూ అంతర్జాతీయంగా సహాయం చెయ్యబట్టి. ఆ ఇల్లాలు బతికివుండగా లండన్ వెళ్ళిందో, లేదో తెలీదుగాని చచ్చి అయినా ఫారిన్ రిటర్న్‌డ్ అనిపించుకుంది కదా!

ఏది ఏమిటి కానివ్వండి. జీవితంలో ఒక్కసారి అయినా ఫారిన్ వెళ్ళి రావడంలో మజా ఉంది. వెళ్ళి రాకపోతే ఇంకా మజా ఉంది కాని అది వేరే రకం.

ఆ మాటకొస్తే కంద మూలికాద్దాశనకి పోతనగారు మాత్రం గహనాంతర సీమలనే ఎన్నుకోలేదూ?

—శ్రీహర్ష

# అన్నపూర్ణ కావిడి



సత్యా శంకరమంచి

సంజెవేళ!

ఇల్లాళ్లు పనులు ముగించుకుని, స్నానాలుచేసి, వాకిటి గడపల్లో కూర్చుని ముచ్చటలాడు కుంటున్న వేళ! సాయం సంధ్యలో స్వామి దర్శనం చేసుకుని జనం గుడినించి తిరిగి వెళ్తున్న వేళ!

వీధి చివర చిరుగంటల మోత! ఆ వెంటనే ''మాతా అన్నపూర్ణేశ్వరీ'' అన్న పెద్ద కేక. పిల్లలంతా ఆ కేక వచ్చిన వైపు, ఆ గంటల మోతవైపు పరుగెత్తారు. శరభయ్య అన్నపూర్ణ కావిడితో ఇంటింటికీ వస్తున్నాడు. శరభయ్య అరవయ్యేళ్ళ వృద్ధు. బవిరి గడ్డం. ఆ గడ్డం వెనకాతల నవ్వుతున్న పెదవులు, ముడతల ముఖంలో వెలుగుతున్న కళ్ళు, నుదుట మూడు పాయలుగా తెల్లని విభూతి, ఆ విభూతి చారల మధ్య సాయం సూర్యుడిలా పెద్ద కుంకం బొట్టు. చేతులకి, ఛాతీకి కర్మబంధాలు కట్టి పడేసినట్టు పెద్ద పెద్ద విభూతి పాయలు. చిరిగి పోయినా శుభ్రమైన పట్టుబట్ట కట్టాడు శరభయ్య. భుజాన అన్నపూర్ణ కావిడిని అటూ ఇటూ మారుస్తుంటే కావిడికున్న గంటలు ఘల్లు ఘల్లున మోగుతున్నాయి.

ఆ యిత్తడి కావిడి నిగనిగ మెరుస్తోంది. శుభ్రంగా తోమిన ఆ కావిడికి విభూతి, కుంకం బొట్లు పెట్టాడు. కావిడి కిరుప్రక్కలా వేలాడుతోన్న గొలుసులు, ఆ గొలుసులకు చిన్న గంగాళాల్లా గిన్నెలు. ఇంటింటి ముందు ఆగి ఒక గిన్నెలో అన్నం, మరో గిన్నెలో కూరలు వేయించుకుంటున్నాడు శరభయ్య. ''మాతాన్నపూర్ణే శ్వరి'' అని తప్ప వేరు మాట అనడు. అదే పిలుపు. అన్నం పెట్టిన తర్వాత అదే ఆశీర్వచనం. ఆ పిలుపు విని అన్నం పెట్టని ఇల్లాలుండదు. ఏ యిల్లాలైనా వాకిట వుంటే పక్కింటి వాళ్లని పిలిచి అన్నం పెట్టిస్తుంది. శరభయ్యతో పాటే పిల్లలంతా ఆ వీధి దాటి వెళ్ళేదాకా ఆ అన్నపూర్ణ కావిడిని, 'మాతాన్నపూర్ణేశ్వరీ' కేకను, వూగుతూ మోగుతున్న ఘంటల్ని చూస్తూ వెంట నడుస్తారు. శరభయ్య వీధి దాటి వెళ్ళిం తర్వాత అందరూ గోలగా 'మాతాన్నపూర్ణేశ్వరీ' అని గోలగా అరుచుకుంటూ ఎవరిళ్ళకు వాళ్లు వెళ్తారు.

శరభయ్య వీధులన్నీ తిరిగి గాలిగోపురం దగ్గరి కొచ్చేసరికి అక్కడికి కుంటీ, గుడ్డీ బిచ్చగాళ్ళంతా చేరుకుంటారు. తను తెచ్చిన అన్నం కూరలు వాళ్ళకు పెట్టి, మిగిలింది తను తిని, మిగలకపోతే కృష్ణాజలం తాగి, 'శంభో' అనుకుంటూ పొద్దుపోయేదాకా ఏక్‌తారా మీటు కుంటూ తత్వాలు పాడుతూ నిద్రపోతాడు.

గతం తెలిసిన వాళ్ళు శరభయ్యేమిటి? ఈ అన్నపూర్ణ కావిడేవిటి? ఈ వైరాగ్యమేమిటి? అని ఆశ్చర్యపోతారు. శరభయ్య వయసులో వుండగా, అమ్మా, నాన్న శాంతమ్మని చేసుకోమని చెప్తే, నల్లగావున్న శాంతమ్మని కాదని ఎర్రగా వున్న కాంతమ్మని చేసికొన్నాడు. కాంతమ్మ కాపురానికొచ్చిన అర్నెల్లలో అత్తమామల్ని అరుగుల మీదికి తోలింది. పోనీ కట్టుకున్న మొగుణ్ణి కళ్ళలో బెట్టుకు చూసిందందామా అంటే అదీ లేదు. శరభయ్యని మంచోనిచ్చేది కాదు, కూర్చోనిచ్చేది కాదు. తిండి సమంగా పెట్టేది కాదు, పెట్టిన తిండి తిననిచ్చేది కాదు. ఉక్కిరిబిక్కిరై పోయేవాడు శరభయ్య. రాత్రయ్యేటప్పటికి కాంతమ్మ నెమిలి కంఠం చీర కట్టుకుని, చేమంతి పూలు పెట్టుకుంది కదాని శరభయ్య దగ్గర కెళ్ళి నవ్వుతూ బుజం మీద చెయ్యేస్తే 'సయ్'న తాచు పిల్లల్లే లేచి 'అదొక్కటే తక్కువ మొకానికి... సచ్చి నోడికి సరసం కూడా?' అని ఛీ కొట్టేది. అప్పట్నించి రాత్రిళ్ళు గుళ్ళో జమ్మి చెట్టు కింద పడుకునేవాడు.

శరభయ్య తల్లీదండ్రీ పోతే కర్మలన్నా సక్రమంగా చెయనివ్వలేదు కాంతమ్మ. దాంతో శరభయ్యకి భార్యన్నా, బతుకన్నా విరక్తి కలిగింది. సన్యాసుల్లో కలుద్దామని ఓ అర్థరాత్రి కాశీ పారిపోయొచ్చాడు.

అలా కాలినడకన భార్యని తిట్టుకుంటూ, బతుకుని తిట్టుకుంటూ కాశీ అయితే వచ్చాడు గానీ, కాశీ వచ్చినప్పటి నుంచి ధ్యాసంతా కాంతమ్మ మీదే. అది, నెమలి కంఠం చీర కట్టుకుందో లేదో? వాలుజడ వేసుకుందో లేదో, అంటూ పెళ్ళాం గురించి తలపులు. అటు సంసారం కుదరక, ఇటు సన్యాసుల్లో కలవలేక కొట్టుమిట్టాడుతూ, ఓ బైరాగుల మఠంలో చేరాడు శరభయ్య. ఓ మఠం నుంచి ఇంకో మఠం మారుతూ కొన్నేళ్లు గడిపాడు. కాషాయం కట్టాడుకాని, కాంతమ్మని గురించిన ఆలోచనలు తగ్గలేదు. పోనీ ఇంటికెళ్ళి కాపురం చేద్దామా అంటే ఆ ధైర్యం లేదు. కొంత కాలానికి ఓ దయగల సేఠ్ ఒకడు ''ఎంత కాలం ఈ బైరాగుల మఠాల్లో పడి తింటావు?'' అని ఓ అన్నపూర్ణ కావిడి తన పేరన దానమిచ్చి ఊరూరూ అడుక్కు తినమని పంపించాడు. అప్పటి నుంచి కావిడి భుజాన వేసుకుని వూరూరూ తిరుగుతూ ఒక్కసారి కాంతమ్మని చూడాలన్న ఆత్రుతతో అమరావతి పరుగెత్తుకొచ్చాడు.

శరభయ్య తిరిగి వచ్చేసరికి కాంతమ్మ ఈ లోకం వదిలి వెళ్ళిపోయింది. అన్నపూర్ణ కావిడే శరణ్యమయింది. నిజమైన వైరాగ్యం అప్పుడు కుదిరింది శరభయ్యలో. అందరికీ పెట్టి తను తృప్తిగా పస్తులుండే వాడు. ఆఖరి దశలో శరభయ్య తత్వాలు పాడలేకపోతే సిద్ధయ్య అనే కుంటి బిచ్చగాడు సాయం పాడేవాడు. సిద్ధయ్యకు గట్టిగా ఇరవై ఏళ్ళు లేవు. శరభయ్య అవసాన దశలో వుండగా సిద్ధయ్య అడిగాడు ''తాతా! నీవు పోయిం తర్వాత నాకీ అన్నపూర్ణ కావిడివ్వవా?'' అని.

ఆ మాట విని శరభయ్య నవ్వి అన్నాడు ''పిచ్చోడా! అన్నపూర్ణ లాంటి పెళ్ళాన్ని కోరుకోవాలి కాని అన్నపూర్ణ కావిడి కోరుకుంటావేరా? అన్నం పెట్టే ఆలిని కోరుకోవాలి కాని, అడుక్కుతినే పళ్లెం కావాలంటావేంరా?'' పాపం నిజమే అనుకున్నాడు సిద్ధయ్య. శరభయ్య పోయాక అన్నపూర్ణలాంటి ఆలి కోసం వెతికాడు. కాని కుంటి సిద్ధయ్యకు పిల్లనెవరిస్తారు? ఆఖరికి అడుక్కుతినే పళ్లెమే మిగిలింది.

## రాజకీయ మంటే...!.

చెట్టు చాటు నుండి వాలిని చంపిన
శ్రీరాముడి నడుగు ఏం చెబుతాడో!
స్వగతంలో పరికించు
అన్నీ తానేనని బోధించి
అందరినీ చంపించిన
శ్రీకృష్ణుడి నడుగు ఏం చెబుతాడో!
గజేంద్రుని రక్షణ కోసం హడావుడిపడిన
లక్ష్మీపతిని ప్రశ్నించు!
ముందు కష్టాలు సృష్టించి
ఆ పైన రక్షించే వింత చర్య
అందుకే రాజకీయం
ఎంతటి ఆకర్షణీయమైనదో
అంతటి విచిత్ర మయినది-

— హిమజారమణ

**FEBRUARY 9 న**

**క్వీన్స్ లో తెలుగు కళా సమితి "పరస్పర పరిచయ సమావేశం" ఏర్పాటు చేయబోతున్నది.**

**వివరములు తరువాత తెలుపబడుతుంది.**

# స్మృతి

—వై.సి.పి. వెంకటరెడ్డి



పురాణ పఠనం జరుగుతోంది. పఠిత రాగయుక్తంగా చదువుతున్నాడు. పౌరాణికుడు అరటిపండొలిచి చేతిలో పెట్టినట్లు భావం చెబుతున్నాడు. శ్రోతలంతా మంత్రముగ్ధుల్లా వింటున్నారు.

హరిశ్చంద్రోపాఖ్యానంలో స్మశాన ఘట్టం సాగుతోంది. శివరంజని, అసావేరి, తోడి లాంటి దుఃఖం కలిగించే రాగాలు ఉపయోగించి చదువుతున్నాడు పఠిత.

విగతజీవుడయిన లోహితుని శవం ముందుంచుకొని హృదయవిదారకంగా శోకిస్తోంది చంద్రమతి. శ్రోతల్లో యాభై శాతం మంది కళ్లల్లో నీళ్లునిండాయి. అక్కడువ్న ఆడవాళ్లంతా సాక్షాత్ చంద్రమతులయ్యారంటే అతిశయోక్తికాదు. అయితే వాళ్లంతా మౌనంగా రోదిస్తున్నారు. కారిపోతున్న కన్నీరు అప్పుడప్పుడూ పైటకొంగుతో ఒత్తుకుంటున్నారు. అయితే ఓ స్త్రీ మాత్రం వెక్కి వెక్కి ఏడుస్తోంది. అది కథ మాత్రమేనన్న వాస్తవాన్ని విస్మరించి శ్రోతలు శోకిస్తున్నారంటే చదువుతున్న ధోరణే, భావం చెబుతున్న తీరూ బావుందన్న భావం కలగడం వల్ల పౌరాణికుడు ఆనందంతో ఉప్పొంగిపోయి అభినయించసాగాడు. అంతలోనే స్మశాన వైరాగ్యం, ప్రసవ వైరాగ్యం, పురాణ వైరాగ్యం తాత్కాలికమయినవన్న విషయం అతనికి జ్ఞాపకం వచ్చింది.

"మీరు ఎంతో శ్రద్ధగా వింటూ కథలో లీనం కావడం ప్రశంసించ తగ్గ విషయం. కథలో వచ్చిన పాత్రల భావాలతో శ్రోతలు తాదాత్మ్యం చెందడం సామాన్య విషయం కాదు. అయితే శ్మశాన వైరాగ్యం, ప్రసవ వైరాగ్యం, పురాణ వైరాగ్యం తాత్కాలికమయినవే గాని, శాశ్వతంగా ఉండవని పెద్దలు చెబుతారు." అన్నాడు పౌరాణికుడు.

"ఆ వైరాగ్యాల గురించి చెప్పండి స్వామీ!" అన్నాడు ఎదురుగా కూచొని ఊకొడుతున్న వృద్ధుడు. పౌరాణికుడు ఆ మూడు వైరాగ్యాలను గురించీ గొప్పగా వివరించారు.

సభలో ఓ మూల కూచుని, ఏడుస్తున్న ఆమెపై అందరి దృష్టి పడింది.

వాళ్లందరూ తన మీద సానుభూతి చూపుతున్నారని, తను ఏడుస్తున్నందువల్లే వాళ్లంతా కళ్లనీళ్లు పెట్టారన్న భావం కలగడం వల్ల ఆమె ఇంకా గొల్లుమంది.

అందరూ ఆమెను ఓదార్చ సాగారు.

"ఈ సంఘటన ఎప్పుడో జరిగింది. లోహితుడు ఇప్పుడే చనిపోయినట్లు ఏడుస్తావెందుకమ్మా" అన్నాడు పౌరాణికుడు.

"వాడెవుడు సామీ?" అంది ఆమె వెక్కుతూనే.

ఆమె ప్రశ్న విన్న పౌరాణికుడు విస్తుపోయి, "మరి ఎందుకేడుస్తున్నావమ్మా?" అన్నాడు.

"చచ్చిపోయిన నా మొగుడు గ్యాపకం వత్తే ఏడిసినా సామీ!" అంది అమాయకంగా.

పాపం, ఆమె భర్త పాముకరచి చనిపోయాడేమోనని, అందుకే పాముకాటుకు గురై చనిపోయిన లోహితుని కథ విని భర్తజ్ఞాపకం వచ్చాడని భావించి, "నీ భర్త పురుగు ముట్టి చనిపోయాడా తల్లీ?" అంటూ ప్రశ్నించాడు పౌరాణికుడు.

"లేదు సామీ, చలిజరంతో చచ్చిపోయిండు," అంది.

"అయ్యో, మలేరియా జ్వరమా? మందులివ్వలేదా?" అన్నాడు పౌరాణికుడు.

"మందులతో బాగ్గాదు సామీ ఆ జరం? మూడు దోవలు కలిసే చోట ముద్దబెట్టి దాటించినాము. నంబ్రాయికి పసుపు కుంకుమ పెట్టి పూదించి (పూజించి) నాము. వరసాకు కట్టించినాము. ఇయన్నీ చేయకుండా పోలేరమ్మకు మొక్కుకోడంటే బాగయ్యేది సామీ! అమ్మోరికి కోపమొచ్చి నా మొగుణ్ని తీసకపోయింది సామీ!" అంటూ ముక్కు చీది, కళ్లు తుడుచుకుంది.

అయ్యో పాపం, అమాయకురాలు! అనుకుంటూ, "ఆయన ఇప్పుడు ఎలా జ్ఞాపకం వచ్చాడమ్మా?" అన్నాడు పౌరాణికుడు.

"అదో ఆ పుత్తకానికి ఉందే, ఆ దారం చూసి నా మొగుడు గ్యాపకం వచ్చిండు సామీ!" అంది.

ఆ దారానికీ, ఆమె భర్తకూ సంబంధమేమిటో ఎవరికీ అర్థం కాలేదు.

"ఈ దారానికీ నీ భర్తకూ సంబంధమేంటమ్మా? ఈ దారం చూసి నీ మొగుడు ఎలా జ్ఞాపకం వచ్చాడు?" అన్నాడు పౌరాణికుడు.

"నా మొగుని మొలతాడు అట్టాగే ఉండేది సామీ?" అంటూ మళ్లీ గొల్లుమంది పురాణం వినడానికి వచ్చిన ఆ అమాయకురాలు. ●

## ప్రియ నేస్తమా!

సంగ్రామమున పాండుపుత్రులను కాపాడిన **ధర్మమూర్తీ**, వి
క్రాంత చరణుడవై రాతిని నాతిగా చేసిన **పావనమూర్తీ**
తిమ్మన్నలతో వారధి పై సేతువు కట్టించిన **ప్రతిభామూర్తీ**
శుద్ధోధన పుత్రుడవై జ్ఞానమునుపదేశించిన **సద్గురుమూర్తీ**
భాస్కరకోటి ప్రకాశుండవై తిమిరము ద్రోలిన **తేజోమూర్తీ**
కాంతను వేధించే కాకాసురు క్షమించిన **కారుణ్యమూర్తీ**
క్షత్రియులను ఆవేశముతో వేటాడిన వధించిన **శౌర్యమూర్తీ**, ప
లుమార్లు నీ దివ్యగుణముల స్తుతించెద శ్రీ **మహావిష్ణుమూర్తీ**
సకల శుభముల నొసగుము **దేవాదిదేవా!**

—ఎమ్. శారదాదేవి
Visakhapatnam, AP

## సవరణతో వివరణ

"చిన్నపుడు చీమిడిని చొక్కాకి, లాగూకి రాసుకునే వెధవ్వి. యిపుడు అమెరికా వెళ్ళి చీమిడి చీది, దాన్ని గొప్పగా కోటు జేబులో దాసుకుంటూ, సెంటు పూసుకుంటున్నంతమాత్రాన — నువ్వు సుమతీశతకంతోని పద్యాన్ని కాపీ చేస్తే నేను పట్ట-లేననుకున్నావా వెధవా!" అని మొట్టికాయ మొట్టారు, నాకు చిన్నపుడు తెలుగు నేర్పిన అవధాని మాష్టారు.

"అదికాదు సార్! ఆంధ్రాలో అప్పులిచ్చే వాళ్ళు వైద్యులో అవునో కాదో నాకు తెలియదు. కానీ యిక్కడ మాత్రం అప్పిచ్చేవాడు వైద్యుడే" అన్నాను నేను.

"ఏడిసినట్టుంది నువ్వు చెప్పడం. అప్పిచ్చువాడు వైద్యుడు మధ్యలో కామా వదిలేశావురా వెధవా!" అని, "యిహ, నువ్వు ఈ జన్మలో బాగుపడవు" అని మరో మొట్టికాయ మొట్టి యిండియా వెళ్ళిపోయారు.

గురుభక్తిగా ఆయన వస్తానంటే 'ఎయిర్ యిండియా' టికెట్ పంపేవాణ్ణే (ఎలాగూ ఈ జన్మలో ఆయన అమెరికా చేరలేరన్న ధీమాతో!)

కానీ —

అవధాని మాష్టారు బ్రౌన్ దొరగారి శిష్యులవడం వలన 'బ్రిటిష్ఎయిర్‌వేస్' లో వచ్చి మా చేత గుంజీలు తీయించి మరీ వెళ్ళిపోయారు నా కలలో!!!

—పిప్పళ్ళ సూర్యప్రకాశరావు
Morgantown, WV.

## సాక్షాత్కారం

కలమునైనా కాకపోతిని — కావ్యకల్పన చేయుగా
పద్యమైనను కాకపోతిని — దివ్యకీర్తిని బడయుగా
బిడ్డగా మీయింట పుట్టిన కవిత వాసన పొందనా
ఆరుద్ర తదుపరి చిన్నకవిగా మీ కీర్తి నిలుపగ పోదునా!
..కలము..

తీయనైన పాటగా — ఒకమారు పుట్టిన చాలును
పలుజనుల గొంతుల నాట్యమాడగ పోదునా
బహూకీర్తి పొందిన కావ్యమైనా కాకపోతిని
పలు పాఠకుల హస్తమందున నిలచి నాట్యము చేయుగా
..కలము..

శాలువై మీ తనువు తాకిన జన్మధన్యము కాదకో!
ఏ విధమ్మగు రూపమైనను నోచుకోనీ జన్మము
ఉండనీ,మరి పోవనీ విలువన్నదే లేనిదీ దుర్భరంబగు జన్మము
మరల జన్మంబన్నదుంటే మీ సాన్నిహిత్యమె కోరెదన్
సత్యము శివము మరి సుందరమ్మది కాదె ఇలలో నా
మీ దీవెనన్నది నాదు కోర్కెను తీర్చు సాధనము
..కలము..

(శ్రీ ఆరుద్రను దర్శించాక, ఆయన పాట 'రాయినైనా కాకపోతిని' మాతృకతో)

—ఈశ్వర వేణుగోపాల్
Kendall Park, NJ


# T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(201) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859

ITS

**Independent Travel Services**

We Handle:

Itinerary Planning
Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports
And Club Med

We Determine The Best Rates According to Client Needs
Personal and Professional Travel Planning
Fully Computerized

We Also Provide Cruise Videos

All Major Charge Cards Accepted

Phone (215) 670-2668

1111 Independence Ct.
West Lawn, PA 19609
Prabha V. Maruvada
Travel Consultant

# లవ్ స్టోరీ

ఆమని




ఈ రోజు వెదర్ 'క్లౌడీ'గా వుంది. సన్నని తుంపర ప్రారంభమైంది. ఇదే చిలికి చిలికి పెద్దదయితే పేషంట్ల కోసం చూట్టం వేస్ట్. మా ఏరియాలో ఎంతమందికి ఒంట్లో బాగోక పోతే అంత ఆనందం నాకు. నా ఆలోచనకు నాకే నవ్వొస్తుంది.

బోర్ కొడ్తుంది. మెడికల్ జర్నల్ తిరగేస్తూ కూర్చున్నా. అంతలో గ్రీన్ కర్టెన్ కదిలింది. ఓ పద్ధెనిమిదేళ్ళమ్మాయి లోపలికి వచ్చింది. ఎడమ చేతినుండి రక్తం కార్తోంది. కొబ్బరి బొండం చెక్కుతోంటే 'సికెల్' తగిలి కట్ అయినట్టు చెప్పింది. ఓ రెండు 'సూచర్స్' వేసికట్టు కట్టాను. దెబ్బ లోతుగా తగిలిందేమో 'బ్లడ్' బానే పోయింది.

బయట వర్షం ఉధృతం అయింది. అప్పుడింకా ఆరు గంటలే అయినా అర్థరాత్రి లా వుంది. సడెన్‌గా కరెంటు పోయింది. లక్కీగా ముందు రోజే తెచ్చిన 'గేస్ లైట్' వుండడం కొంత నయం.

ఆ అమ్మాయి ఓసారి బయటకు చూస్తూ "ఓగాడ్, హెవీ రెయిన్, ఇప్పుడెల్లా పోయేది?" లోకంలో వున్న విషాదమంతా ఆ మొహంలోనే ప్రస్ఫుటమవుతోంది.

ఏమనుకుందో ఏమో లోపలికి వచ్చి నా ఎదురుగా కుర్చీలో కూర్చుంది. చూట్టానికి సోషల్‌గా మూవ్ అయ్యే అమ్మాయిలానే కన్పిస్తోంది.

"నేనిక్కడ ఉమెన్స్ కాలేజ్‌లో ఫస్ట్ బి.ఎస్‌సి. చేస్తున్నా. పేరు ఇందాక ప్రిస్క్రిప్షన్‌కి చెప్పాను కదూ...ఆమని"

"నైస్ నేమ్" హార్ట్‌ఫుల్‌గా చెప్పాను. అందంగా వున్నదాన్ని మెచ్చుకోడం, వెంటనే దాన్ని ఎక్స్‌ప్రెస్ చెయ్యడం మొదట్నుండీ నాకలవాటు.

తర్వాత కామ్‌గా కూర్చుంది. నేనొకలాంటి ఇన్‌కన్వీనియన్స్ ఫీలవుతున్నా. ఫ్రెష్‌గా మెడిసెన్ చేసి క్లినిక్ ఓపెన్ చేశానేమో అన్నింటిలోనూ నాకు కొత్తే. వర్షం తగ్గే సూచనలేవీ కన్పించడం లేదు.

ఆమని నా టేబిల్ మీదున్న కేలండర్ వైపు చూస్తోంది. ఇప్పుడా అమ్మాయిని 'హెడ్ టుటో' చూసే అవకాశం కలిగింది. ఫీచర్స్ పెద్ద గొప్పగా లేకపోయినా ఒకలాంటి ఎట్రాక్షన్, ఫేర్ కాంప్లెక్షన్. ఓసారి చూస్తే అలా చూస్తూ వుండిపోవాలన్న తపన. ఇది చాలా కొద్ది మందిలో మాత్రమే వుంటుంది. అ 'చామ్' యామెలో పూర్తిగా వుంది. దానికి తోడు 'హస్కీ వాయిస్'.

ఆ గొంతులోని వైబ్రేషన్స్‌కి నా పల్స్ రేటు పెరిగిపోయి కల్గించిన టెంప్టేషన్స్ నుండి ఇంకా నేను తేరుకోక మునుపే ఆమె నవ్వుతూ నావైపు చూసింది.

"ఇలాంటి వెదర్‌లో మంచి కంపెనీలో చక్కటి కాఫీ తాగితే బావుంటుంది కదూ"

నేను నవ్వుతూ చూశాను.

"వానలో తడిసిన మట్టి వాసన చాలా బావుంటుంది కదూ"

ఆమె టేస్ట్‌కి మెచ్చుకోలుగా చూశాను.

ఎదురుగా వున్న 'రీడర్స్ డైజెస్ట్' తిరగేస్తూ "డిమాన్‌స్ట్రేషన్" అంటే 'ప్రాక్టికల్'గా అనా?" అంది రెప్పలు పైకెత్తి.

"ఆ" అన్నా పొడిగా.

"ఈ సెకండ్ కొటేషన్ చూశారా?" అంటూ పుస్తకాన్ని నావైపు తిప్పింది.

నేను కాస్త ముందుకు వంగి చదివాను.

"లవ్ యీజ్ నాట్ వెన్‌టాక్ట్, బట్ ఇర్రెసిస్టిబుల్ వెన్ డిమాన్‌స్ట్రేటెడ్"

"ప్రేమంటే మాటల్లోనంత తేలిక కాదు. చేతల్లో దాన్ని నిరోధించలేం" అని చెప్పాను ఆమె కర్థమయ్యేలా.

ఆమెకది అర్థం అవ్వక అడిగింది కాదని నాకు తెలుసు. ఆమె అడిగిన తీరు మాత్రం పిన్నియర్‌గా వుంది. ఆమెనన్ను పట్టించుకోటంలేదు. ఏదో ఆలోచిస్తూ "అంటే బై ఎక్స్‌పీరియన్స్ అనా?" అంది మళ్ళీ. ఈసారి ఆ మొహంలో ఏ భావమూ లేదు.

"అవును" అన్నా నేను నవ్వుతూ.

"నిజం కదూ" ఆ మాట పెదవులది కాదు. ఆమె బోటమ్ ఆఫ్ హార్ట్ నుండి మనసు పొరల మడతల్ని తోసుకుంటూ ట్రాన్స్ నుండి జారిపోయిన మాట.

ఈసార్నేను 'సర్‌ప్రైజింగ్' స్మైలిచ్చాను.

కొద్దిసేపటికే ఆమె తేరుకుంది. 'ఇదే' ఆమెలో నాక్కన్పించిన ప్రత్యేకత. మళ్ళీ తన

( మిగతాది 21 వ పేజీలో )

# UNDER NEW MANAGEMENT

# UDUPI

AUTHENTIC INDIAN VEGETARIAN CUISINE

*Only Full Service South Indian Restaurant in New Jersey*

1380 Oak Tree Road
Iselin / Edison, N.J. 08830 (Next to Green Farms)

**(908) 283-0303**

# Dosai Night

**(Every Wednesday)** 5:00 p.m. to 10:00 p.m.

# All You Can Eat !

- Full Service Menu
- Lunch Buffet THALI
- Weekend Brunch
- Party Room
- Catering Service
- 15 Minutes Express Takeout Service

- Iddly
- Vada
- Dosai
- Uthappam
- Sambhar
- Coconut Chutney

**Prepared the way you like it !**

*WE TRY HARDER TO PLEASE YOU*

**For Only $9.95**

Not valid with other coupon offer



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

**NEW FIVE PAYMENT PLANS**

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS (Continued)

17. Central Intelligence Department (CID). Indian CID department is not as sophisticated as USA's or Israel's, nor Indian Govt does conduct any spy work in other countries.
18. Every bug has to have a battery - electricity to transmit the sound, and with the help of magnet, you can easily locate. Remember, bugs can be concealed anywhere - in walls, under the tables, in telephones etc.
19. During a war, when one country is seeking the help of the 'underground' of the other country, the messages are transmitted in coded messages; and the codes are changed daily. Decoders are those which decode these lines
20. First, the government will take all the possible precautions not to disclose the names of the people involved in the espinage work and if they are caught, they naturally disown them. But if somebody becomes real hot stuff, they get plastic surgery done, give a differnt name and identity.

"నూతన వర్ష శుభాకాంక్షలు"

నూటఎనిమిది దివ్య తిరుపతులందు వేంచేసినవాడా!
తనవారను వేరు వారను బేధము లేనివాడా!
నరకుడు చెఱపట్టిన స్త్రీలను విడిపించినవాడా!
వరుణుడు గొనిపోయిన గురు పుత్రులను దెచ్చినవాడా! వ
త్సములను తోలుకొనిపోయి మేపినవాడా!
రత్నములను పొదిగిన కిరీటము ధరించినవాడా!
శుభసందేశము పంపిన రుక్మిణిని చేపట్టినవాడా!
భామా విధేయుడవై నటించిన సూత్రధారుడా!
కాంతిరేఖలను విరజిమ్ము చక్రమును ధరించినవాడా!
క్షమయే స్వరూపముగా గల పరాత్పరుడా! వ
లువల నిచ్చి ద్రౌపది నవమానమును పోగొట్టినవాడా!
ఈ నా ప్రార్థనను మన్నించి అందరికి సుఖశాంతులను ప్రసాదించుము!!!!!

—బంగారు సరోజినీ దేవి
East Hills, NY


**SUNIL V. KOPPAR**

(Certified Public Accountant)
(New York & New Jersey)

* ACCOUNTING SERVICES FOR NEW & ESTABLISHED BUSINESS
* TAX SERVICES - PLANNING, RETURN PREPARATION FOR BUSINESSES & INDIVIDUALS, REPRESENTATION IN TAX AUDITS
* FINANCIAL STATEMENT PREPARTION & CERTIFICATION
* COMPUTER ACCOUNTING SYSTEM - INSTALLATION, TRAINING & SUPPORT
* TOP-NOTCH EXPERIENCE, QUALITY SERVICE, COMPETITIVE RATES

*(Serving New Jersey & New York)*

*Please call*
*(908) 679-0479*





**Pure Kanjeevaram SILK SAREES**





NEW ARRIVALS

VARIETIES

COLORS





**Bargavi Sundararajan**

Phone : (908) 819-0773
Fax (908) 985-4799




సుబ్బులు, వెంకడు వెన్నెట్లో చల్లగాలికి కృష్ణ వొడ్డున కూర్చున్నారు. ఈనాటి మాటా! పదేళ్ళ క్రితం పెళ్ళయినప్పటి నుంచి ప్రవాహంలో అలల్లా, ముత్తయిదు నుదుటి మీద కుంకుం బొట్టులా ఒకర్నొకరు విడవకుండా, వానలో, ఎండలో, బీళ్ళలో, చాళ్ళలో, లంకల్లో, పుంతల్లో కలిసి మెలిసి తిరిగారు. అవేమి కతలో! అవేమి వూసులో! ఆ కలిసి అంబలి జుర్రుకోటం, ఆ కలిసి నక్షత్రాలు లెక్క పెట్టటం వాళ్ళకే వెల్లింది. గాలిలా స్వేచ్ఛగా, గడ్డిపువ్వుల్లా అమాయకంగా వున్నదే చాలనుకుని తృప్తితో కాలం గడుపుతున్నారు.

సుబ్బులు పెద్దయ్యగారింట్లో పని చేస్తుంది. వెంకడు పెద్దయ్యగారి పొలం పనులు చూస్తాడు. పెద్దయ్యగారు భవంతి వెనకాల పాకేసి ఇచ్చాడు వీళ్ళిద్దరికీ. ఆ పూరి పాకనే ఇంద్రభవనం చేసుకుని ప్రతిక్షణం కలిసి అనుభవిస్తుంటే తెలియకుండానే పదేళ్ళు వెళ్ళిపోయాయి.

ఇవ్వాళ సుబ్బులెందుకో దిగులుగా వుంది. సుబ్బులు అలా వుంటే వెంకడికి కళ్ళనీళ్ళు తిరిగి పోతాయి. గిలగిల్లాడిపోయి అడిగాడు. "ఏందే అట్టుండవు?" సుబ్బులు కన్నీళ్ళు తుడుచుకుంటూ అంది. "ఏం లేదు మావా! మనం మనువాడి పదేళ్ళయి పోయింది. మనింట సంటోడు కెవ్వుమనలేదే ఓ బుడ్డోడు నేల పాకులాడలేదే అని"

వెంకడు కాస్సేపు మాట్లాడలేదు. ఆ తర్వాత తేరుకుని నవ్వుతూ అన్నాడు: "పోన్లేయే! మనకు తింటానికే సాలటం లేదే! మరింకోడెందుకులేయే!"

"ఆడదాని మనసు నీకు తెలవదు మావా? సంటోడు లేని ఇల్లు ఇల్లు కాదయ్యా! పెపంచకం మనతోనే ఆగిపోదు గదా! మన వొంశం నిలవాలంటే, మనకిన్ని నీళ్ళు వొదలాలంటే బుడ్డోడు కావాలయ్యా!"

"అయితే వోర్నయినా పెంచుకుందామంటావే?" అన్నాడు సూటిగా చూస్తూ వెంకడు.

"పెంపుడు బిడ్డ మన బిడ్డవుతాడా?" అంది సుబ్బులు.

"అయితే ఏం చెయ్యమంటావ్?" అన్నాడు వెంకడు.

"నేను గొడ్రాలినని నాకు సింతలేదు. నువ్వు మగాడివి... పది మంది బిడ్డల్ని కంటావు. నా మాటిని, నువ్వు మారు మనువు సేసుకుని నాకు కొడుకును కనయ్యా" అంది సుబ్బులు.

వెంకడు అదిరిపడ్డాడు. దుఃఖం పొంగు కొచ్చింది. "అంత నీచప్పని నేం చేస్తానంటే? నిన్నొదులుకుని ఇంకొకత్తెని కట్టుకుని నీకు ద్రోహం చేస్తానంటే" అంటూ ఆవేశపడ్డాడు.

సుబ్బులు వెంకణ్ణి నెమ్మది పరుస్తూ గుండె నిమురుతూ "సల్లబడయ్యా! నిమ్మళంగాలోచించు. నువ్వెల్లప్పుడూ నా వోడివే! నాకు ద్రోహం తలపెట్టవు. మేమిద్దరం అప్పసెల్లెళ్ళలా వుంటాం. వొంశం కోసం మనువాడు మావా!"

'తప్పదంటే!' అన్నాడు వెంకడు.

'నా కోసం మావా!' అంది సుబ్బులు.

కన్నీళ్ళతో సరేనని తలూపి గట్టు మీంచి లేచాడు వెంకడు.

మర్నాడే సుబ్బులు అంగాపురం వెళ్ళి పింతల్లి కూతురు లచ్చి సంబంధం ఖాయం చేసుకొచ్చింది. దగ్గరుండి పెళ్ళి జరిపించింది. పాకలో తడిక అడ్డం గట్టించి శోభనం నిశ్చయించింది. వెంకడు పెళ్ళయితే చేసుకున్నాడు కాని, రెండో పెళ్ళాన్ని పెళ్ళాంలా చూడలేకపోతున్నాడు. ఏ అసూయా లేకుండా సుబ్బులు లచ్చికి జడవేసి అన్ని అలంకారాలు చేస్తుంటే వెంకడికి గుండె పీకినట్లయ్యేది. పూలు తెచ్చినా, మిఠాయి తెచ్చినా సుబ్బులుకి ఇచ్చేవాడు కాని లచ్చికి ఇచ్చేవాడు కాదు.

శోభనం నాటి రాత్రి తడిక అవతల చడీ చప్పుడూ లేకపోతే గొప్ప నిరాశపడింది సుబ్బులు. పది రోజులు గడిచాయి. వెంకడు లచ్చితో మాట మాత్రం మాట్లాడ లేదు.

ఒకరోజు సుబ్బులు లచ్చికి పూలు తురుముతుంటే లచ్చి అంది "ఎందుకక్కా నాకు పూలు? మావ నాతో పలకడు, ఉలకడు" అని. అప్పుడు సుబ్బులు చెప్పింది. "పిచ్చిదానా! మొగాడి మనసెరిగి మసులుకోవాలే! ఆడికేదిష్టమో తెలుసుకుని ముందుగా చేస్తే సంబరపడ్తాడు"

"అయితే మావకిష్టమయినట్టుంటాను. ఏం చెయ్యాలో చెప్పు" అంది లచ్చి ఆశగా.

సుబ్బులికి జాలేసింది. మావకి అంబలి ఇస్తావుగదా! నువ్వు ముందు ఎంగిలి చెయ్యి. "అయ్యో! ఎంగిలయిందే" అను. ఎందుకు చేశావంటాడు. "ఉప్పు కారం సాలిందో లేదో... నా మావకి రుసులు సమంగాలేని అంబలిస్తానా?" అను. రాత్రి పడుకునేప్పుడు పక్క మీద తెల్లదుప్పటే పరు. మావ తల క్రింద మెత్తటి దిండు పెట్టు. పడుకోబొయ్యేప్పుడు నీ తల్లోని పూలసెండు మావ తల దిక్కుగా పెట్టు" అంటూ చాలా చెప్పింది.

లచ్చి కళ్ళు మిల మిల మెరిశాయి. సరిగ్గా సుబ్బులు చెప్పినట్లే చేసింది లచ్చి. వెంకడు అబ్బురపోయాడు. కళ్ళెత్తి చూశాడు. దోసపండులాంటి లచ్చి. "నీ అక్క కూడా సరిగ్గా నీ లాగేనే!" అన్నాడు లచ్చి కళ్ళలోకి చూస్తూ. లచ్చి పొంగిపోయి అంబలి తనకి ఉంచుకోకుండా మొత్తమంతా మావ చేత తాగించింది.

తడిక పక్క నవ్వులు గుసగుసలు విన్పిస్తుంటే సుబ్బులు మనస్సు తేరుకుంది. మూడు నెలలకే లచ్చి నీళ్ళోసుకుంది.

అక్కడి నుంచి వెంకడు, సుబ్బులు పోటీపడి లచ్చికి కావాలసినవన్నీ ఏర్పాటు చేసేవారు. లచ్చిని బరువు పనులేవీ చెయ్యనివ్వటం లేదు సుబ్బులు. వెంకడు లచ్చి నలిగి పోతోందేమో అన్నట్టు చూస్తున్నాడు. తొమ్మిది నెలలు నిండిన ఓ రోజున ఆ పాకలో ఓ సంటాడు "కెవ్వు"మని ఏడిస్తే సుబ్బులుకి గుండె జలదరించి జలజల కన్నీళ్ళు కారాయి. ఆ క్షణం కోసం ఎన్ని సంవత్సరాలు కాచుకుంది?

ఎన్ని దేవుళ్ళకి మొక్కుకుంది.

చంటాణ్ణి గుండెలకి హత్తుకుని ధారలు ధారలుగా ఏడ్చింది.

నెలలు గడుస్తున్నాయి. చంటాడు తల్లి దగ్గర పాలు తాగటం తప్ప పెంపకమంతా సుబ్బులే. వాడితో నవ్వుతుంది. కథలు చెప్తుంది. పాటలు పాడుతుంది. ఏడుస్తుంది. చిచ్చికొడ్తూ తన పక్కలోనే పడుకో బెట్టుకుంటుంది.

కాని వెంకడు లచ్చి కితకితల్లో మునిగి పోయాడు. సుబ్బులుతో రోజుకి ఓసారి మాట్లాడతాడో లేదో! సుబ్బులు చంటాడ్ని వొళ్లో పడుకో బెట్టుకొని ఎప్పుడన్నా అనుకునేది "నాకు నా దేవుడు దూరమై పోయాడా? లేదు... లేదు... నా దేవుడిడుగో? నా దగ్గరే వున్నాడు" అంటూ చంటాణ్ని వొళ్ళంతా ముద్దులు పెట్టుకుంటుంది.



# Ram Kolluri CFP

A fee based portfolio manager, offers:

Objective investment advise
Low-risk portfolios & competitive returns
A strong & successful track record
Suitable for pension plans & personal portfolios
Free initial consultation & portfolio review

1-800-637-9955

Individual Asset Planning Corporation
Registered Investment Advisors
234 Nassau Street
Princeton, NJ 08542



## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

**बैंक ऑफ़ इंडिया** **Bank of India**
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**


మంగళంబిచే
మాధవా మురారే
అంబుజాక్షో.....
మావారేతెంటి
సంగీతం అంటే చెవికోసుకుంటారు


వంటు రుచిగా ఉండటం లేదు!
అయ్యగారు ఊర్లో లేరాండి?
BANNU*


ఎంతలవ్ మేరేజైతే
మాత్రం శోధనం
రాత్రికూడా ఇలాగా
రావటం !?

# ఆకాశం

## జ్ఞానేశ్వరరావు వేమగిరి

ఈ తగాదా తీర్చేవారెవరు? ఆర్పే వారెవరు?'' అంటూంటే చాలాసార్లు విన్నాము. తరువాత ఏవో కథల్లో ఆ తగాదాకు సంబంధించిన విషయాలు తెలుసుకున్నాము. అయితే అందుకు అనేక సంవత్సరాలు పట్టింది.

ప్రపంచంలోని అన్ని ఆటల కంటే చాలా ప్రాచీనమైనదిగా అంగీకరిస్తున్న ఆట చదరంగం... ఆ మాట మనవాళ్ళంటే నేనెందుకు నమ్ముతాను? మీ రెందుకు నమ్ముతారు. ఇది మన దేశంలో పుట్టిన అతి ప్రాచీనమైన ఆటగా రష్యన్లు ఒప్పుకున్నారు. దీని గురించిన కథలు అనేకం వాడుకలో వున్నాయి. వాటిలో ఒకటి నేను చెప్పబోయే కథ- 'చదరంగం- గోధుమలు'

మనకు మన పురాణాల్లోను, వేదాలలోను, భారత రామాయణాల్లోను వినిపించే కొన్ని కథలు, కొన్ని పదజాలాలకు అర్థం పర్థం లేదని,. పుక్కిటి పురాణాలని, 'భారతం బొంకు- రామాయణం రంకు' అని వాటిని కొట్టి పారవేయడం మనకు పాశ్చాత్య సంస్కృతి నేర్పిన, లేదు లేదు మనం నేర్చుకున్న కృత్రిమ విద్య. ఈ ప్రాచీన గాథ క్రీస్తుపూర్వము నుండి కూడా వాడుకలో వుందని పండితులు నిశ్చయించారు.

వాస్తవంలో పాశ్చాత్యులు ఏమి చెప్పినా అది మనకు వేదం. అది ఇప్పుడు చెప్పారు కాబట్టి. మనవాళ్ళు వేదాల్లో అప్పుడు ఏదో చెప్పారు. అది ఎంతవరకు శాస్త్రీయం అని మనం ఆలోచించి, మనదంటూ ఏమిటో తెలుసుకోవడానికి బదులు ఇవన్నీ కాకమ్మ కథలుగా మన్నించడం మనకు అలవడిన దౌర్భాగ్యం.

చదరంగము- గోధుమలు

అనగ అనగ ఒకరాజు. ఆ రాజు పేరు శేరావ్ (శ్రీరావ్?) ఈ మహారాజు ఒకనాడు చదరంగంలోని పావులకు దాని సృష్టికర్త ఏర్పరచిన ఎత్తుల గమ్మత్తులను చూసి చకితుడై తేరుకునే సరికి, మహామంత్రిగారు చల్లటి కబురు చేరవేశాడు. చదరంగం ఆట కనిపెట్టిన వ్యక్తి తన రాజ్యంలోని పౌరుడని.

రాజుగారు తలచుకుంటే దెబ్బలకు కొదవా? వెంటనే ఈ మహత్తరమైన ఆటను కనిపెట్టిన 'సెస్సా' (శేషా) అనే ఉపాధ్యాయుణ్ణి రాజుగారి ముందు హాజరు పరిచారు సేవకులు.

"నీవు కనిపెట్టిన ఈ మహత్తరమైన ఆటను చూసి ముగ్ధుణ్ణయ్యాను. నీ అపారమైన తెలివికి మెచ్చి ఏదైనా బహుమతి ఇవ్వదలచుకున్నాం. ఏం కావాలో కోరుకోమన్నాడు రాజుగారు. ఇచ్చేవాడికి పుచ్చుకునేవాడు లోకువ.

గురువుగారి ముఖం నిశ్చలంగా వుంది. కాని మనసులో ఒక ఎత్తు, క్రొత్తది తళుక్కుమంది. ఆ ఎత్తు తాలూకు తేజస్సు ఫాల భాగంలో ధగధగలాడింది.

"చిత్తం మహాప్రభూ!'' వినమ్రంగా వందనం చేసాడు గురువుగారు.

"నేను కుబేరుణ్ణి! నీకు కావలసినది ఏదైనా సరే! అడుగు! ఏది కావాలనుకుంటావో అది నీ సొంతం అవుతుంది'' అన్నాడు రాజుగారు దర్పంతో.

గురువుగారు మౌనముద్రలో వుండిపోయారు.

"సంకోచించకండి. మీకేం కావాలో చెప్పండి. మీ కోరిక ఏదైనా సరే! వెనుకాడను'' అన్నాడు మహారాజు.

"మీ అపారమైన దయాగుణం ఎల్లలు లేని మహాసముద్రం లాంటిది ప్రభూ. నాకు ఒక్క రోజు గడువు ఇప్పించండి. నేను ఆలోచించుకొని మీకు రేపు విన్నవించుకుంటాను'' సవినయంగా మనవి చేసుకున్నాడు గురువుగారు.

ఆ మరుసటి రోజు రానే వచ్చింది. గురువుగారి అతి సామాన్యమైన కోరిక రాజుగార్ని చకితుణ్ణి చేసింది.

"ప్రభూ! నాకు చదరంగంలోని మొదటి గడికి ఒక గోధుమ గింజనిప్పించండి''

"మామూలు ఒక గోధుమ గింజ!?' రాజుగార్కి నమ్మశక్యంగావటం లేదు.

"అవును ప్రభూ! రెండవగదికి రెండు గోధుమ గింజలు, మూడవ గదికి 4 గింజలు, నాల్గవ గడికి 8 గింజలు, అయిదవగడికి 16 గింజలు, ఆరవ గడికి 32 గోధుమ గింజలు, ఏడవ...'' వాక్యం పూర్తి కాకుండగనే రాజుగారు అందుకున్నారు.

"చాలు!.. నీ కోరిక మేరకు 64. చదరములకు నీవు అడిగినట్లుగా ప్రతీ చదరానికి దానికి ముందువున్న చదరంగంలోని గింజలకంటే రెండింతలు గోధుమ గింజల ప్రకారం లభిస్తుంది. నా ఉదారత్వానికి నీవు అనర్హుడవు. అతి సామాన్యమైన నీ కోరికతో నన్ను అవమానపరిచావు. ఉపాధ్యాయుడివై యుండి కూడా నీవు ప్రభువులకు తగిన గౌరవం చూపించలేకపోయావు. వెళ్ళు! మా సేవకులు మీకు గోధుమల బస్తా చేరవేస్తారు'' అంటూ మహారాజుగారు నిష్క్రమించారు.

గురువుగారి పెదవులపై చిరుదరహాసం మెరిసి మాయమయ్యింది.

భోజన సమయంలో గోధుమల బహుమతి గుర్తుకు వచ్చి సేవకుడ్ని అడిగారు. 'ఆ పిసినారికి బహుమతి ఇవ్వడం జరిగిందా' అని.

"ప్రభూ! మీ ఆజ్ఞ నెరవేరుస్తున్నారు. ఆస్థాన పండితులు గురువుగార్కి రావలసిన గోధుమలు ఎన్నో లెక్కలు వేస్తున్నారు'' అన్నాడు సేవకుడు.

